# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
21 సెప్టెంబర్
2025




# అనుమానం వస్తే సమాచారం ఇయ్యండి

**సీసీ కెమెరాల ఏర్పాటు, పొరుగువారితో సహకారం**

**సత్సంబంధాలతో మరింత భద్రత**

**రాచకొండ సీపీ సుధీర్ బాబు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్20 (నినాదం):** రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో దొంగతనాలు, దోపిడీలు ఇతర నేరాలు జరగకుండా ఉండేందుకు రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆధ్వర్యంలో రాచకొండ సీపీ ఆఫీస్ నేరెడ్మేట్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ గేటెడ్ విల్లా కమ్యూనిటీ ప్రతినిధులతో సేఫ్టీ సెక్యూరిటీ అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ విల్లా కాలనీ యజమానులు భద్రతా పరమైన కొన్ని కీలకమైన చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. స్విగ్గీ, జొమాటో ఇతర డెలివరీ సిబ్బంది పై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీ పరిధిలో ఏదైనా నేరం జరిగినట్లు మాకు సమాచారం అందిన 6 నిమిషాల్లో మా సిబ్బంది అక్కడికి చేరుకుంటారని హామీ ఇచ్చారు. ఇంటి లోపల, బయట, గేటు వద్ద, ప్రధాన రహదారి వైపు స్పష్టంగా కనిపించేలా హై డెఫినిషన్ (హెచ్ డి ) సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. కెమెరాలకు నైట్ విజన్ ఫీచర్ తప్పనిసరిగా ఉండాలి. ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేయాలి. అలారం సిస్టమ్స్.. ఇంటి తలుపులు, కిటికీలకు సెన్సార్లతో కూడిన అలారం సిస్టమ్స్ అమర్చుకోవాలి. ఏదైనా అనుమానాస్పద కదలికలు జరిగినప్పుడు వెంటనే అలారం మోగేలా చూసుకోవాలి. తలుపులు, కిటికీలకు బలమైన గ్రిల్స్ లాక్‌లు ఉపయోగించాలి. పొరుగువారితో సహకారం పొరుగువారితో సత్సంబంధాలు కొనసాగించి, వారు లేని సమయంలో ఒకరికొకరు సహాయం చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

**ప్రొఫెషనల్ సెక్యూరిటీ..**

అవసరమైతే ప్రొఫెషనల్ సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి. విశ్వసనీయమైన సెక్యూరిటీ సర్వీసుల సహాయం పొందాలి. లైటింగ్ సిస్టమ్ ఇంటి చుట్టూ చీకటి ప్రదేశాలు లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలి. మోషన్ సెన్సార్ లైటింగ్ ఉపయోగించడం వల్ల భద్రత మరింత పెరుగుతుంది.

**సోషల్ మీడియాలో జాగ్రత్తలు**

సెలవులకు వెళ్తున్నప్పుడు లేదా ఎక్కువ రోజులు ఇంట్లో లేని సమయంలో ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయకూడదు. సీపీ ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా దొంగతనాలు, దోపిడీలను అరికట్టవచ్చని, ప్రజలందరూ ఈ సూచనలను కచ్చితంగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ, ఐపీఎస్, ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎస్బీ డీసీపీ జి. నరసింహ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు బ్యాడ్‌న్యూస్..

**ఈ సారి బతుకమ్మ కానుక లేనట్లే..! .. అర్హులు వీరే..!!**



**కోదాడ(నినాదం):** బతుకమ్మ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు దసరా కానుకగా చీరలు పంపిణీ చేయనుంది. అయితే ఈసారి రేషన్ కార్డు ఉన్న మహిళలకు పంపిణీ చేయకుండా..కేవలం మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక్కో సభ్యురాలికి రెండేసి చీరలు ఇవ్వనున్నట్టు అధికారికంగా ప్రకటించబడింది. ఒక్కో చీర రూ.800 ఉండగా.. రెండేసి చీరలు కావునా రూ.1600 వరకు మహిళలకు కానుకగా ఇవ్వనుంది ప్రభుత్వం. గత ఏడాది రేషన్ కార్డు ఉన్న మహిళలు కూడా ఈ కానుక పొందగా.. ఈసారి మాత్రం వారిని పక్కన పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

**తమన పక్కకు పెట్టడం అన్యాయం..!**

ముఖ్యంగా పల్లెటూర్లలో, పట్టణాల వార్డులలో అనేక మహిళలు రేషన్ కార్డు ఆధారంగా గతంలో చీరలు పొందారు. ఆ చీరలు నాసిరకంగా ఉన్నప్పటికీ.. చాలా మంది తీసుకున్నారు. ఇప్పుడు మాత్రం తమను పక్కనపెట్టడం అన్యాయమని మహిళలు ఆరోపిస్తున్నారు. మహిళా సంఘాల జాబితాలో లేని గృహిణులు, పేద కుటుంబాల వారు ప్రభుత్వాన్ని తమకూ చీరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. “మేము కూడా పేదవారమే, రేషన్ కార్డు ఆధారంగా ఎన్నో సౌకర్యాలు ఇస్తున్నారు. అయితే బతుకమ్మ చీరల్లో మాకు తేడా ఎందుకు?” అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ‘ఇందిరా మహిళా శక్తి’ పేరుతో మహిళా సంఘాలకే పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. సిరిసిల్లలో తయారయిన చీరలు ఇప్పటికే జిల్లాలకు చేరుకున్నాయి. ఇప్పటికే కొన్ని ఏరియాల్లో పంపిణీ కూడా స్టార్ట్ అయింది. ఉమ్మడి నల్గొండ జిల్లా విషయానికి వస్తే.. యాదాద్రి, సూర్యాపేట వంటి జిల్లాల్లోని గోదాముల్లో నిల్వ ఉంచి.. అక్కడి నుంచి మున్సిపాలిటీలు, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు.

# అక్రమాలకు అడ్డా మిర్యాలగూడ

**రాష్ట్ర కాంగ్రెస్‌కు మిర్యాలగూడ ఒక కమిషన్ హబ్**

**నాడు మిల్లర్లు, ఇటీవల యాదాద్రి థర్మల్ ప్లాంట్,ప్రస్తుతం యూరియా కుంభకోణాలు**

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రాజీనామా చేయాలి**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 20( నినాదం) :** మిర్యాలగూడ నియోజకవర్గం అక్రమాలకు అడ్డగా తయారైందని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆరోపించారు. శనివారం హౌసింగ్ బోర్డులోని బిజెపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు రైతులు యూరియా కోసం నానా యాతనలు పడుతుంటే గన్మెన్ ఉదంతంతో రూ. 2కోట్ల రూపాయల చెక్కు సిఎం రేవంత్ రెడ్డికిచ్చి ఉచితంగా యూరియా అందిస్తామని చెప్పడం, పక్కదారి పట్టిన యూరియా ఉదంతం కప్పి పుచ్చడానికే ఉచిత యూరియా నాటకమని ఆయన ఆరోపించారు. యూరియా కోసం జిల్లా మిర్యాలగూడ రైతులు రోడ్డెక్కినప్పుడు కానరాని దానగుణం నేడు దేనికని ఆయన ప్రశ్నించారు. వర్షాలతో పంట నష్టం సిఎం, ఎమ్మెల్యేకు కానరాలేదన్నారు. ఉచితం, సేవా అంటే నమ్మే పిచ్చోళ్ళు ఎవరు లేరన్నారు. రైతులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని రాజీనామా చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నదని యూరియా, ఇసుక, బియ్యం పేరు మీద300 కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. వై టి పి ఎస్ లో అల్యూమినియం అక్రమ తరలించడంలో 200 కోట్లు పక్కదారి పెట్టాను అన్నారు. రాష్ట్రం లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నింటా విఫలమయిందని, దోపిడీ నడుస్తుందని ఆరోపించారు. జిల్లాలోని కాంగ్రెస్ గెలిచిన 11 స్థానాల్లో అభివృద్ధిశూన్యమని అరోపించారు. మున్సిపాలిటీ లో మొక్కలు నాటకుండా 70లక్షల స్కాం చేశారని రాష్ట్ర బిజెపి నాయకులు సాతినేని శ్రీనివాస్ ఆరోపించారు. యూరియా లారీ దారి మళ్లింపు ముమ్మాటికీ నిజమని విచారణ జరిపి శిక్షించాలని కోరారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు బంటు సైదులు, కనపర్తి సత్యప్రసాద్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్, నాయకులు సజ్జల నాగిరెడ్డి, మూల రాజిరెడ్డి, జానకిరాంరెడ్డి, కె.వేణు, చిల్లంచర్ల అభి పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్‌గా కడారి శివకుమార్ యాదవ్



**చింతపల్లి, సెప్టెంబర్ 20(నినాదం) :** మండల కేంద్రానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి కడారి శివకుమార్ యాదవ్ ను బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ను నియమించల పట్ల గ్రామ బీసీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శివకుమార్ యాదవ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కడారి శివకుమార్ యాదవ్ మాట్లాడుతూఎంతో నమ్మకంతో తన పై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. శివ కుమార్ యాదవ్ నియామకం పట్ల గంట జగదీష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

## రిటైర్ మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలి



**నూతనకల్ సెప్టెంబర్ 20 (నినాదం) :** పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మండల కేంద్రంలో శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ తో పాటు అన్ని రకాల బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడుగా మల్లయ్య, కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షురాలుగా పద్మ, యాదయ్య,మల్లయ్య, నారాయణరెడ్డి,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



**చింతపల్లి, సెప్టెంబర్ 20( నినాదం) :** మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సుంకోజు పద్మావతి బతుకమ్మ పాటలు పాడుతూ చిన్నారుల చేత బతుకమ్మ ఆటలను ఆడించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ హసీనా, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డాక్టర్లు, అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్20(నినాదం) :** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలోని అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి డాక్టర్లు ఆర్ బి ఎస్ కే బృందాలతో కలిసి అంగన్వాడీలు, పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు వెళ్లిన సందర్భంగా మెరుగైన చికిత్స కోసం విద్యార్థులను పై ఆసుపత్రులకు రెఫరల్ చేయవలసి వస్తే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులకు పంపించాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నింటిని రిజిస్టర్ లో నిర్వహించాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే బృందాలు విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలలో భాగంగా ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ప్రొఫార్మాలు, నివేదికలలో అన్ని విషయాలు పొందుపరచాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని,వైరల్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని నిరంతరం పరీక్షిస్తూ వారికి నయమయ్యే విధంగా చికిత్స అందించాలని అన్నారు. డాక్టర్ సుచరిత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

## నివాసం గల ఇంటికి లాడ్జి, కమర్షియల్ పర్మిషన్ ఎట్లా ఇస్తరు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 20( నినాదం ):** నివాసాలు గల ఇంటికి లాడ్జ్ గా, కమర్షియల్ పర్మిషన్ ఎలా ఇచ్చారంటూ శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు రెడ్డి కాలనీవాసులు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడలో అసలే ఇరుకు రోడ్లు, అందులో సెట్ బ్యాక్ అస్సలు ఉండదు గృహ అవసరాల కోసం పర్మిషన్లు తీసు కొంటారు వాటి ప్లేస్ లో కమర్షియల్ కాంప్లెక్స్ గా మారుస్తూ బహుళ అంతస్తులు ఏర్పాటుచేసి వాటిని కిరాయికి ఇస్తారు. పార్కింగ్ స్థలాన్ని వదలకుండా కట్టడాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్రైతున్నామన్నారు. లాడ్జ్ వినియోగంలోకి వస్తే ఈ గల్లీ 24 ఫీట్ల రోడ్డు ఉండడంతో నిత్యం రద్దీగా ఈ రోడ్డు రామాలయానికి వచ్చే భక్తులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,నివాస యోగ్యంగా ఉన్న ఇంటిని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,వీధిలో నివాసం ఉంటున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అంకతి సత్యనారాయణ, ముత్య రమేష్, విజయ్ తదితరులు ఉన్నారు

## వైన్ షాపుల్లో 25 శాతం గౌడులకే కేటాయించాలని

**శాసన మండల చైర్మన్ గుత్తా సుఖంగారెడ్డికి వినతిపత్రం**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 (నినాదం) :** వైన్ షాపుల్లో 25 శాతం గౌడ కులస్తులకే కేటాయించాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి శనివారం వినతిపత్రం అందజేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం గౌడ్లకి 25% కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది దానిని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సమస్యని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. వినతి పత్రం అందించిన వారిలో గుండు శ్రీరాములు గౌడ్ సురకారపు ఉదయభాస్కర్ గౌడ్ అయితగోని సత్యం గౌడ్ పెద్ది సైదులు గౌడ్ అంతటి రాములు గౌడ్ పోలగాని వెంకటేష్ గౌడ్ బోడ పాండు గౌడ్ హరినాథ్ గౌడ్ చౌగా ని వెంక న్న గౌడ్ పాల్గొన్నారు.



## ప్రజల సౌకర్యార్థం ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

**మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రధాన రహదారుల ఫుట్‌పాత్‌లను చిన్న వ్యాపారి నుంచి పెద్ద వ్యాపారి వరకు ఎవరికి వారు ఇష్టారాజ్యంగా ఆక్రమించేస్తున్నారు. దీంతో పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తుంది. దీనిపై దృష్టి పెట్టిన ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. ప్రజల సౌకర్యార్థం ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగించామని, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్థానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని వారు కోరారు. సినీటౌన్ రోడ్ నుండి జేపీ నగర్ రోడ్ వరకు విస్తృతంగా చర్యలు చేపట్టి, ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా చేసి వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేలా ఆక్రమణలను తొలగించామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగుతాయని, పౌరులు సహకరించాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్



**జమ్మికుంట, సెప్టెంబర్ 20 (నినాదం) :** జమ్మికుంట మండలం, మాచనపల్లి గ్రామానికి చెందిన బోలవేనా రాజమ్మ అనారోగ్యంతో హాస్పిటల్ లొ చేరగా వారి కుటుంబ సభ్యులు సహాయం కోసం ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ చికిత్స నిమిత్తం రూ.2,50,000 /- రెండు లక్షల యాభై వేల రూపాయలు విలువగల ఎల్ వో సి అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా రాజమ్మ కుటుంబ సభ్యులు బంధువులు పార్టీ నాయకులు అందరూ కలిసి వెంకట్ కి కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో అడగగానే సహాయం చేసిన వెంకట్ ఇలాంటి నాయకుడు ఉండాలని వారు అన్నారు. అన్నా అని పిలిస్తే నేను ఉన్నాను అని మనస్తత్వం కలిగిన బల్మూరి వెంకట్ దగ్గరకు ఏ సమస్యతో పైన పరిష్కరించడంలో ముందుంటారని వారు అన్నారు.

## కోటిలింగాల ఆలయ హుండీ లెక్కింపు



**వెల్గటూర్,సెప్టెంబర్20 (నినాదం) :** మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ హుండీనిఆలయ సిబ్బంది శనివారం లెక్కించారు. గత ఆరు నెలల కాలంలో హుండీ ఆదాయం 3,59,553/- రూపాయలతో పాటు మిశ్రమ బంగారం 9 గ్రాములు, మిశ్రమ వెండి ఒక కిలో 50 గ్రాములు వచ్చింది. ఈఓ .ఆలయ హుండీ ఆదాయాన్ని ఆలయ అర్చకులు, సిబ్బంది,అధికారుల సమక్షంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఆలయ చైర్మన్ రమేష్,ధర్మకర్తలు వెంకటేష్, రాజిరెడ్డి, శ్రీను,రవి, రాయకోటయ్య,సత్యసాయి సేవా సమితి జగిత్యాల జిల్లా మహిళా బృందం,అర్చకులు నాగరాజ్ శర్మ, సంజీవ్ శర్మ,ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కాంగ్రెస్ నాయకురాలు గునుగుల స్వరూప రెడ్డి**




**కోదాడ, సెప్టెంబర్ 20(నినాదం):** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ నాయకురాలు గునుగుల స్వరూపారెడ్డి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏటువంటి అభివృద్ధి నోచుకోలేదన్నారు. కోదాడ నియోజకవర్గం లో గత ఎమ్మెల్యేగా పనిచేసిన బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో వెనుకబాటుకు గురిచేసారన్నారు. ప్రస్తుతం ఏర్పడ్డ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులకు అవినీతి లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారధ్యంలో శాంతినగర్ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (నినాదం) :** సూర్యాపేట పట్టణంలోని 13వ వార్డు గాంధీనగర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బానోతు మంగమ్మ ధరావత్, విజయలక్ష్మి ఇళ్లకు శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తుందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం అందజేస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## స్పందన డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (నినాదం) :** సూర్యాపేట పట్ట ణంలోని స్పందన డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి .సైదారావు మాట్లాడుతూ తెలం గాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక గా బతుకమ్మ పండుగ నిలుస్తుందని అన్నారు. బతుకమ్మ మహిళలకు ప్రత్యేక మని వివిధ రకాల పూలతో తొమ్మిది రోజులపాటు పూజిస్తారని , బతుకమ్మ మన వారసత్వ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు శర్మ, వేణు,అధ్యాపకులు ధనుంజన చారి, కృష్ణ ,సత్యనారాయణ వెంకట్ రెడ్డి, సునీల్ ,సైదిరెడ్డి అశోక్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాదా దస్తావేజుల శాశ్వత పరిష్కారం



**నూతనకల్ సెప్టెంబర్ 20నినాదం :** భూ కొనుగోలు ఒప్పందాల క్రమబద్ధీకరణకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 1500 ఎకరాలు 680 సాదాబై నామా దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపబోతున్నామని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 9 గ్రామాలలో సాదా బైనమాలపై సర్వే మొదలు పెడతామని ఈనెల 22 నుండి 27 తారీఖు వరకు గుండ్లసింగారం గ్రామంలో ఆరు టీములతో సర్వే నిర్వహణ ఉండబోతుందని దీంతో ఆరవైఏండ్ల రైతుల నిరక్షరకు తెర చూపుతున్నట్లు తెలిపారు. ఇట్టి భూ సమస్యల పరిష్కారానికి రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.

# నానో యూరియాతోనే మేలు

**రసాయన ఎరువులకు నానో తోడు**

**పోషకాలు ఎక్కువ.. పర్యావరణానికి మేలు**

**నానో యూరియాలో 80-90శాతం పోషకాలు**

**రసాయన యూరియాలో 30-40 శాతమే**

**జిల్లాలో వరి సాగు**

**4,66,451 83,927 ఎకరాలలో సాగు**

**కోదాడ( నినాదం):** యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. పంట వేసిన సమయానికి సరిపడా యూరియా దొరక్కపోవడంతో ఉదయం లేచినప్పటి నుండి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అయితే నిజానికి యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం కొందరు నానో యూరియా వినియోగిస్తుండగా దీని కంటే నానో యూరియా ప్లస్ వాడటం వల్ల మంచి ఫలితాలు వస్తాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. నానో యూరియా ప్లస్ లో నానో యూరియా 20 శాతం ఎక్కువ నత్రజని (%అఠీశీఓవఅ%) ఉంటుంది. దీని వల్ల పంట దిగుబడి నాణ్యత కూడా పెరుగుతుంది. దీని వల్ల పర్యావరణ సమస్యల నుండి కూడా పంట తట్టుకుంటుంది. పంట ఎదిగే కీలక దశలో దీనిని స్ప్రే చేయాలి. నానో యూరియా ప్లస్ వాడటం వల్ల కిరణజన్య సంయోగక్రియ సామర్థ్యం మెరుగై పంట దిగుబడి సైతం పెరుగుతుంది. ఇది క్లోరోఫిల్ ఛార్జర్ మరియు దిగుబడి బూస్టర్ లా పనిచేస్తుంది. 500 %ఎత్రీ% నానో యూరియా ఒక బస్తా యూరితో సమానం అని చెబుతున్నారు. కాబట్టి రైతులు యూరియా బస్తాలు దొరకనిసమయంలో ఆందోళన చెందకుండా నానో యూరియా మరియు నానో యూరియా ప్లస్ లను వాడవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

**రసాయన యూరియాతో నష్టాలు**

సంప్రదాయ యూరియా వల్ల కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. పోషకాల సమతుల్యతకు, నీటి కాలుష్యానికి దారి తీస్తుంది. యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందని చెప్తున్నారు. రసాయన యూరియా అధిక వాడకం వల్ల పొటాష్, పాస్పరస్ లభ్యతను తగ్గిస్తుంది. చిన్న మొక్కల ఎదుగుదలకు హాని చేస్తుంది. నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే.. నానో యూరియా బెటర్ అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**జిల్లాలో వివిధ పంటల సాగు...**

సూర్యాపేట జిల్లాలో ఖరీఫ్ సీజన్లో వరి 4,66,451నానో యూరియా వాడిన పత్తి చేను ఎకరాలలో సాగు చేస్తున్నారు. పత్తి 83,927 ఎకరాలు, పెసర 911, కంది 1232, వేరుశెనగ 100 ఎకరాలలో సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు.

**నానోతో ప్రయోజనం**

నానో యూరియా మొక్కలకు పోషకాలు సమర్థంగా అందిస్తుంది. అధిక దిగుబడికి దారి తీస్తుంది. పంటల్లో పోషక లోపాలను సరి చేస్తుంది. మెరుగైన ఆహార నాణ్యతకు దోహదం చేస్తుంది. రసాయన ఎరువుల వినియోగ అవసరాన్ని తగ్గిస్తుంది. తక్కువ కార్బన్ విడుదలతో పర్యావరణానికి అనుకూలంగా ఉంటుంది. అధిక రసాయన ఎరువుల వల్ల దెబ్బతినే నేల, గాలి, నీటి




కాలుష్యాన్నీ తగ్గిస్తుందని చెబుతున్నారు. పంట పోషకాల సామర్థ్యాన్ని పెంచి, మొక్కల ఎదుగుదలకు దోహదపడుతుంది. మట్టిపై రసాయన భారాన్ని తగ్గించి, వృధా కాకుండా ఉంటుంది. నానో ఎరువులు నిల్వ చేసుకోవడం, రవాణా చేయడం చాలా సులభం. నీరు, మట్టిలో కలుషితాన్ని తగ్గించి, పంట దిగుబడుల్లో మెరుగుదల కల్పిస్తుంది. గ్లోబల్ వార్మింగ్ సమస్యను పరిష్కరించడంలో సహాయపడుతుంది. బస్తా యూరియా సబ్సిడీ పోను గరిష్ఠ చిల్లర ధర రూ.266.50. అర లీటర్ నానో యూరియా ధర రూ.225. ఇది 45కిలోల యూరియా బస్తాకు సమానం. 2-4 మిల్లీమీటర్ల నానో యూరియాను లీటర్ నీటిలో కలిపి ఎకరానికి రెండుసార్లు పిచికారి చేయొచ్చు. రసాయన యూరియాలో 30-40॥ పోషకాలు ఉంటే నానో యూరియాలో 80-90॥ ఉంటాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

**అందుబాటులో నానో యూరియా**

**అనంతగిరి మండల వ్యవసాయ అధికారి అందే సతీష్**

సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిది. నానోలో పోషక విలువ సామర్థ్యం ఎక్కువ. నేలకు, పంటకు మేలు చేస్తాయి. పర్యావరణాన్ని కాపాడేందుకు నానో దోహదపడుతుంది. నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి అధికారులను సూచించాం. నానోపై రైతుల్లో చైతన్యం రావాలి.

# తీరొక్క పూలతో పూజలు

**బతుకమ్మ పాటలతో హోరెత్తిన అభ్యాస్ ప్రైమరీ స్కూల్**

**ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు**



**మిర్యాలగూడ సెప్టెంబర్20 (నినాదం) :** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ శనివారం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకను' అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు అభ్యాస్ స్కూల్ డైరెక్టర్ వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను చిన్నారులు అందంగా అలంకరించారు. 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ%ళొ%, 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో చిన్నారులు హోరెత్తించారు. దుర్గాదేవి నవరాత్రులు విశిష్టతను తెలిపే విధంగా చిన్నారులు అమ్మవార్ల వేషధారణలతో చక్కటి ప్రదర్శన చేశారు. అనంతరం చిన్నారులను వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్విన్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి జస్టిస్ బి.విజయసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 20 (నినాదం) :** జ్యుడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొనే నిమిత్తం నల్గొండ జిల్లాకు వచ్చిన హైకోర్టు జడ్జ్ జస్టిస్ బి .విజయసేనారెడ్డిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ శనివారం కోర్టు ఆవరణలో ఉన్న అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్, హైకోర్టు జడ్జిలు చర్చించారు.జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుంది

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీకి చెందిన నౌసిన్ బేగంకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.70,000 ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, మంత్రిప్రగడ సత్యనారాయణ, అష్రాఫ్, గోపాల్, లింగం, సత్యనారాయణ, దర్శన్, వేణు గోపాల్ రెడ్డి, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## గార్డెన్ ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఛాంపియన్స్ కప్ సీజన్-1 టోర్నమెంట్

**విజేయతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో**

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్20,(నినాదం):** కంటోన్మెంట్ పబ్లిక్ గ్రౌండ్స్ లో గార్డెన్ ఫుట్ బాల్ క్లబ్( జిఎఫ్ సి ) ఆధ్వర్యంలో ఛాంపియన్స్ కప్ సీజన్-1 టోర్నమెంట్ ను శనివారం నిర్వహించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఫైనల్ మ్యాచ్ ను తిలకించి టోర్నమెంట్ విన్నర్స్ బ్రాలర్స్ టీం కు ట్రోఫీ తో పాటు 10 వేల నగదు బహుమతి,రన్నర్స్ బ్లూ ప్లేస్ టీంకు ట్రోఫీతో పాటు 5 వేల నగదు బహుమతులతో పాటు ఉత్తమ ప్లేయర్,ఉత్తమ స్ట్రైకర్,ఉత్తమ డిఫెండర్ ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, యువత చెడు మార్గంలో వెళ్ళకుండా ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నన్ నర్సింహన్,కదిర్వన్, జయప్రకాష్,వేణు గోపాల్ రెడ్డి,రామ్,ప్రేమ్, శ్యామ్,హయత్ తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో పోలీసుల కార్డాన్ సెర్చ్



**22 ట్రాక్టర్లు 18 ద్విచక్ర వాహనాల స్వాధీనం**

**అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి**

**జమ్మికుంట, సెప్టెంబర్ 20 (నినాదం) :** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం లో సబ్ డివిజన్ పరిధి పోలీసులతో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ పోలీసులు కలిసి కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటి సోదాలు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 25 ట్రాక్టర్ల తో పాటు 18 టూ వీలర్లు, నాలుగు గూడ్స్ వెహికల్స్ స్వాధీనం చేసుకున్నారు. అక్రమం గా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల ముందు టూ వీలర్ బైక్ ల పై వస్తూ పోలీసు ల సమాచారం తెలుసుకునీ ఇసుక ట్రాక్టర్లు తరలించే వారికి సమాచారం ఇస్తున్నారని ఇక పై ముందు ఎస్కార్ట్ గా వచ్చి పోలీసుల సమాచారం తెలిపే వారి పై కూడా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీలు హుజురాబాద్ ఏసిపి మాధవి తోపాటు జమ్మికుంట వీణవంక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం



**జమ్మికుంట, సెప్టెంబర్ 20 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లో తొమ్మిది రోజుల పాటు బొడ్డెమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకొని శనివారం నిమజ్జనం చేసిన కొత్తపల్లి గ్రామ మహిళలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ,ఈ కార్యక్రమాన్ని గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న విజయలక్ష్మి కి ఇందులో పాల్గొన్న సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ పండుగలను గొప్పగా జరుపుకుంటూ ప్రజల మహిళా సోదరీమణులు కలిసి మెలిసి ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ గొప్పగా జరుపుకుంటూ బొడ్డెమ్మ కార్యక్రమాన్ని పూలతో అలంకరించి ప్రతిరోజు ప్రసాదాలతో ఆటపాటలతో తొమ్మిది రోజులు గొప్పగా జరుపుకొని శనివారం నిమజ్జనం చేస్తున్న సందర్భంగా మహిళా సోదరీమణుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ ఎలగందుల స్వరూప శ్రీహరి పిట్టల శ్వేతా రమేష్. దేశిని రాధా సదానందం. నాయకులు పంజాల అజయ్. కందారపు రాజేష్. ఓజ్జా శీను. రామచంద్రం. సంపత్. అఖిల్ .సునీల్. ఖలీల్ .పట్టణ పుర ప్రముఖులు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# తొమ్మిది రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనది

**కార్పొరేటర్**

**రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** తొమ్మిది రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. పాఠశాలలకు నేటి నుండి సెలవు రోజులు అవ్వడం వలన శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినిలు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందన్నారు. ప్రకృతి మనిషికి జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్తశ్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు. 9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను తెలంగాణ వ్యాప్తంగా పిల్లాపెద్ద ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన



**మల్హర్ సెప్టెంబర్ 20 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్. పోషన్ మహ కార్యక్రమంలో భాగంగా మహదేవ్ పూర్ ప్రాజెక్ట్ లోని తాడిచర్ల సెక్టార్ లోని తాడిచర్ల - 7 అంగన్ వాడి కేంద్రంలో ఆదేశాల మేరకు పోషన్ మహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగ గర్భిణీలకు మరియు బాలింతలకు పోషకాహ రం గురించి 1000 డేస్ గురించి. అవగాహణ కల్పించడం జరిగింది. పోషకాహారం గురించి తల్లులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని తల్లులకు చెప్పడం జరిగింది. అలాగే ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి అంగన్ వాడి టీచర్ జయప్రద, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గోనడం జరిగింది.

# భక్తులను వేధిస్తే చర్యలు తప్పవు

**హిజ్రాలకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఇంచార్జి సిఐ శ్రీనివాస్**




**వేములవాడ, సెప్టెంబర్ 20 (నినాదం) :** రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల పట్ల బలవంతపు వసూళ్లు చేస్తూ వేధింపులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ ఇంచార్జి సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో హిజ్రాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకపై రాజన్న ఆలయం పడమటి ద్వారం వద్ద పోలీసులు మఫ్టీలో ఉండి హిజ్రాల తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు. భక్తులు, యువకుల పట్ల బెదిరింపులకు పాల్పడినట్లు తెలిస్తే ఆధారాలతో సహా నిరూపించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అధికారుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గోవింద్ హోటల్ చౌరస్తాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్ లైన్ అకస్మాత్తుగా పగిలిపోవడం వలన వెంటనే చేపట్టిన పైప్ లైన్ పునరుద్ధరణ పనులను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జలమండలి అధికారులు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు కనుక, వాటి జీవిత కాలం తగ్గడం వలన అకస్మాత్తుగా పగిలిపోవడం జరుగుతుందని, ఇటువంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు డ్రైనేజి సమస్య తలెత్తకుండా చూడలని అధికారులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. జలమండలి, జిహెచ్ఎంసి, ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకొని యూజీడీ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరి కృష్ణ, డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రియాంక జిహెచ్ఎంసి ఏఈ శ్రావణి, నాయకులు ఎండీ ఇబ్రహీం, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రాజిరెడ్డి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీషర్ట్ల పంపిణీ



**మహాముత్తారం, సెప్టెంబర్ 20(నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లిలో కీ:శే: నారమల్ల కిష్టయ్య స్మారకంగా ఐదు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్, జీపీఎల్ -2 ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో పాల్గొన్న మహాముత్తారం క్రికెట్ టీంకు కాంగ్రెస్ నాయకులు టీషర్ట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హట్కర్ రాకేష్. డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహాముత్తారం మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖన్, మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్,రజాకార్, తదితరులు, పాల్గొన్నారు.

# పూటకో పార్టీలు మారే నీవు, విమర్శించడం సిగ్గుచేటు

**విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.**

**చేవెళ్ల అభివృద్ధి కోసం పైరవీలు చేస్తా,**

**కానీ నీలాగా పైసల కోసం**

**ఫామ్ హౌస్ లో పైరవీలు చేయను**

**ఏం అర్హత ఉందని శంకుస్థాపన చేస్తున్నావ్**

**అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్**

**మాజీ ఎమ్మెల్యే రత్నంపై,**

**శాసనసభ్యులు కాలే యాదయ్య ఫైర్**



**చేవెళ్ల సెప్టెంబర్ 20(నినాదం):** పూటకో పార్టీలు మారే బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,, నాపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని శాసనసభ్యులు కాలే యాదయ్య మండిపడ్డారు. శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రత్నం పై ఎమ్మెల్యే యాదయ్య మండిపడ్డారు. గ్రామాలలో సిసి రోడ్లకు ఎంపి నిధులతో సీసీ రోడ్లు ప్రారంభించడానికి నీకు ఉన్న హోదా ఏమిటని ప్రశ్నించారు. అవును నేను పైరవికారుడినే అభివృద్ధి కోసమే చేవెళ్ల ప్రాంత కోసం నిధులకు పైరవీ చేశానన్నారు. కానీ నీలాగా ఫామ్ హౌస్ లో పైసల కోసం పైరవీలు చేయలేదని స్పష్టం చేశారు. ఎదుటివారి గురించి మాట్లాడే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని రత్నంకు సూచించారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని దమ్ముంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. జడ్పీ చైర్ పర్సన్ నుంచి ఇప్పటివరకు నీవు ఏమేం చేశావో అన్ని నాకు తెలుసని అన్నారు. ఇప్పటికే నాలుగు పార్టీలు మారినా నువ్వు నాపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో మూడు మండలాలను మున్సిపాలిటీగా చేశానని ఈసీ మూసి వాగులపై వంతెనను నిర్మించానని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ముందుకు సాగని బీజాపూర్ హైవే పనులు వచ్చే నెలలో ప్రారంభమవుతున్నాయని ఇందుకోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి పర్యావరణవేతలతో చర్చలు జరిపి ఎన్జీటీలో కేసు వికెట్ చేయించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి అత్యధిక నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. సీసీ రోడ్లు అండర్ డ్రైనేజ్ వీధి దీపాల కొరకు నిధులు మంజూరు చేయించాను అని గుర్తు చేశారు. బిజెపి నేతలు గోరంత ఉంటే కొండంత చేస్తున్నారని ఎద్దేవ చేశారు. చేవెళ్ల గ్రామానికి సిసి రోడ్డు వేయించానని ఐదు మండలాలలో 500 మెట్రిక్ టన్నుల గోదాంలు నిర్మించానని ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చామని క్లస్టర్ల నిర్మాణం చేపట్టానని తెలిపారు. గ్రామాల సౌలభ్యం కోసం కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశానన్నారు. ముడిమ్యాల నుంచి మేడిపల్లి వరకు 17 కోట్లతో రోడ్డును నిధులు మంజూరు చేయించానని పనులు జరుగుతున్నాయి అన్నారు. అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టడానికి నీకు ఉన్న హోదా ఏంటని ప్రశ్నించారు. చేవెళ్లలో త్వరలో బస్ డిపో నిర్మాణం చేపడతానని 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చేవెళ్ల ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. 2014లో టిడిపిలో గెలిచి టిఆర్ఎస్ కాంగ్రెస్ ఎన్నికల ముందు బిజెపిలో ఇలా నాలుగు సార్లు పార్టీ మారాడని త్వరలో ఏ పార్టీలోకి వెళ్తాడో తెలియదని ఎద్దేవా చేశాడు. మీరు ఏ పార్టీలో ఉన్నారని విలేకరి అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని సమాధానం ఇచ్చారు. అభివృద్ధి పనులపై చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే బంకు నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు


**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**





**దమ్మపేట, సెప్టెంబర్ 20(నినాదం):** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ అనుమతులు, గ్రామ సభ తీర్మానం లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకు పనులను నిలిపివేయాలని హైకోర్టు ఆర్డర్ ఇస్తూ ప్రతివాదిని కౌంటర్ దాఖలు చేయాలనీ తెలిపింది. ఈ క్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాత్రికేయులు సంయుక్తంగా రెవిన్యూ కార్యాలయానికి వెళ్లి కోర్టు ఉత్తర్వుల ప్రకారం పనులు నిలిపివేయాలని, ఇప్పటివరకు నిర్మించిన పెట్రోల్ బంకు పనులను పూర్తిగా తొలగించాలని హైకోర్టు ఆర్డర్ తో పాటు స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి మెమోరాండం సమర్పించారు. అదే విధంగా ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి రెడ్డి లకు మెమోరను ఇచ్చారు. ఎట్టకేలకు హైకోర్టులో ప్రజావ్యాజ్యం వేసి విజయం సాధించినందుకు గ్రామ యువతను గ్రామ ప్రజలు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఎస్కే రహీమ్, ఆత్యం వెంకటేశ్వరరావు, రావు జోగేశ్వర రావు, సోయం వీరభద్రం, గాజుబోయిన ఏసుబాబు, వేదపండితులు కామవరపు విజయామారుతీ శర్మ, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, యువకులు, పాత్రికేయ మిత్రబృందం పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నినాదం) :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి పెద్దింటి వెంకటేష్ తండ్రి పెద్దింటి సుంకన్న ఆకస్మికంగా మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. షాగాపూర్ గ్రామానికి బీఆర్ఎస్ కార్యకర్త పగడాల మన్యం నాయుడు కుమారుడు పగడాల భరత్ నాయుడు ట్రాక్టర్ ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, పెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్, మాజీ వైస్ చైర్మన్ కర్రె స్వామి, రాజశేఖర్, శంకర్ నాయుడు, మధు, ఎద్దుల సాయినాథ్, వడ్డ రమేష్, సాయి, మూర్తి, మర్యాద రవీందర్ రెడ్డి, మర్యాద రత్నారెడ్డి, బీసి రెడ్డి, కోట్ల బాలచంద్రారెడ్డి, మరటి మన్యం, నాయుడు పరమేష్, నాయి జక్కుల, రవి, పగుడాల లక్ష్మణ్ నాయుడు, మహదేవ్ నాయుడు, కుమ్మరి వెంకటేష్, జలివాల విష్ణు, గువ్వల కథలు తదితరులు పాల్గొన్నారుజి

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నినాదం) వనపర్తి పట్టణంలోని 4వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు గౌస్ ఖురేషీ సోదరుడు ఖాజా ఖురేషి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, సూర్యవశం గిరి, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, ఎం.బాలరాజు, ముని కుమార్, నరేందర్, ఏ.కె.పాషా, మహమూద్ తదితరులు ఉన్నారు



# వీడిన డెత్ కేస్ మిస్టరీ

**కరెంట్ తీగలు తగిలి యువకుడి మృతి**

**ఆరుగురు వేటగాళ్ల అరెస్ట్**

**కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (కాటారం) (నినాదం): అడవిలో అడవి జంతువుల కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి యువకుడు మృతి చెందిన మిస్టరీ కేసులు పోలీసులు చేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను శనివారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గతేడాది ఓ యువకుడు అనుమానదస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ కేసు మిస్టరీగా మారడంతో మృతికి గల కారణాలపై ఏడాది కాలంగా కాళేశ్వరం పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపడుతుండగా తాజాగా ఆ కేసును చేదించారు. ఆ యువకుడి మృతికి వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలే కారణమని తేల్చారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్ (29) తన అమ్మమ్మ గారింటికని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లికి నడుచుకుంటూ వస్తుండగా గతేడాది మే నెల 31న బల్జాపూర్ అటవీ శివారులో అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో అప్పటి నుండీ పోలీసులు దర్యాప్తు చేపడుతుండగా ఇటీవల అటవీ ప్రాంతంలో అనుమానస్పదంగా సంచరిస్తున్న మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన చకినారపు సంతోష్, వేల్పుల నాగరాజు, కొరాల్ల శేఖర్, చకినారపు బాపు, వేల్పుల సురేష్, చక్కెర శ్రీనివాసులు అనే ఆరుగురు వ్యక్తులు పోలీసులకు తారసపడ్డారు. దీంతో తమదైన శైలిలో పోలీసులు ఆరా తీయగా గత కొన్నేళ్లుగా విద్యుత్ తీగలు అమర్చుతూ వన్యప్రాణుల వేటకు పాల్పడుతున్నామని గతేడాది తాము అమర్చిన విద్యుత్ తీగలకే దుర్గం ప్రవీణ్ సైతం మృతి చెందాడని నిందితులు తమ నేరాన్ని ఒప్పుకున్నట్లుగా డీఎస్పీ వెల్లడించారు. వెంటనే నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ పేర్కొన్నారు. మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి ఉన్నారు.

# 23న భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీకి ఎన్నిక**

**సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 20(నినాదం) :** ఈనెల 23న భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఇటీవల కాలంలో నర్సింహాలపేట మండల కేంద్రంలో జరగగా, మరిపెడ మండల కేంద్రం నుండి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారిగా కొండ ఉప్పలయ్య ,మరో జిల్లా కార్యవర్గ సభ్యులుగా సురబోయిన బిక్షం ,పసుపులేటి యాదగిరి, దుండివీరన్న లను ఎన్నుకున్నారని, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అందకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం సరికాదని వారన్నారు. ఎన్నో సంవత్సరం నుంచి బిల్డింగ్ కార్మికులు మరణానికి సంబంధించిన ప్రమాద బీమా 10 లక్షల పెంచాలని అలాగే సాధారణ మరణానికి సంబంధించిన ప్రమాద బీమా రెండు లక్షలకు పెంచాలని కొట్లాడుతున్న సందర్భంగా ప్రభుత్వం దానిని అమలు చేసి ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి వేల కోట్ల రూపాయలను ఆ సంస్థకు అప్పగించడం దారుణమైన విషయమని వారన్నారు. తక్షణమే ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పి విషయాన్ని బిల్డింగ్ కార్మికులకు లేబర్ ఆఫీస్ నుండి వారికి నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 23 వ తారీఖున సమస్యల సాధనకై మహబూబాద్ జిల్లా కలెక్టరేటను ముట్టడి చేస్తామని వారు పిలిపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మండల నాయకత్వం పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మహదేవపూర్ సెప్టెంబర్ 20, (నినాదం)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. పిఎసిఎస్ డైరెక్టర్ దాసరి సమ్మయ్య తండ్రి ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నార్లాపూర్ (ఎనగంటి) సమ్మయ్యకు గుండెకు శస్త్ర చికిత్స జరగగా అతన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అక్టోబర్ మొదటి వారంలోనే సిసిఐ కొనుగోలు చేయాలి.

**బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 20 నినాదం :** అక్టోబర్ మొదటి వారంలోనే సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ లో ఏర్పాటు చేయాలని బిఎస్పీ పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. అక్టోబర్ మాసం చివరికి, లేక నవంబర్లో సీసీఐ కోన గోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం పత్తికి సంబంధించి దిగుపతి పన్ను తగ్గించడంతో రైతులకు మద్దతు ధర దక్కడానికి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ధారించిన మద్దతు ధరల ప్రకారం పొడవు పింజ పత్తికి క్వింటాలుకు 8, 110/- రూపాయలు, మధ్యస్థ పింజ పత్తికి 7,110/- రూపాయలు ఉన్నది. కొనుగోలు కేంద్రాలు సమయానికి ఏర్పరచకపోతే దళారులు తక్కువ ధరకు రైతుల దగ్గర కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. కావున మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు, అదేవిధంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ గారు సిసిఐ కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాటు చేయాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వెలుపుల రాజు , జిల్లా నాయకులు, దేగల వెంకటేష్, ఎలగందుల శంకర్, సుధాకర్, దుండ్ర రాంబాబు తదితరులు ఉన్నారు.

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, సెప్టెంబర్ 20(నినాదం): హైదరాబాద్ తెలంగాణ సెక్రటేరియట్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నిధుల మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**మహదేవపూర్ సెప్టెంబర్ 20, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఆయా పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ఆవరణలో బతుకమ్మలను పేర్చి విద్యార్థినిలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలను ఆలపించుతూ ఉత్సవాలు నిర్వహించుకున్నారు. విద్యార్థులు అలంకరించుకొని తీసుకోవచ్చిన బతుకమ్మలకు కొన్ని పాఠశాలల్లో బహుమతుల ప్రధానం సైతం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు విద్యార్థులు ఆనందో చాలా మధ్య ముందస్తు బతుకమ్మను జరుపుకున్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం డాక్టర్ కవిత




మహదేవపూర్ సెప్టెంబర్ 20,(నినాదం) గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం సమతుల్యంగా తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ప్రసూతి స్త్రీ ల వైద్య నిపుణురాలు డాక్టర్ కవిత అన్నారు. శనివారం మహదేవపూర్ , పలిమెల మండలాలలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లు సూరారం, అంబటిపల్లి, పలిమెల, పంకెన, నీలంపల్లి పరిధిలోని వివిధ గ్రామాలలోని గర్భిణి మరియు స్త్రీ సంబంధిత అనారోగ్య సమస్య పైన అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను మాట్లాడుతూ స్వస్తినారీ స్వశక్తి పరివారం అభియాన్ కార్యక్రమంలో భాగంగా 48 మంది గర్భిణీలను పరీక్షించి తగు మందులు పంపిణీ చేశామని, ప్రతి గర్భిణీ పండ్లు, పాలు, గ్రుడ్డు, ఆకుకూరలు, పప్పు దినుసులు సమతుల్య పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఆహార నియమావళిలో భోజనంలో కూరలు ఎక్కువ మోతాదులో తినాలని పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి ఆరోగ్యంగా ఉంటారని కడుపులో పాప ఎదుగుదల పెరిగి ఆరోగ్యవంతమైన బిడ్డగా జన్మనిస్తుందని తెలిపారు. ప్రతి తల్లి గర్భానికి మధ్యలో మూడు సంవత్సరాలు గ్యాప్ రావడానికి ఎన్నో తాత్కాలిక పద్ధతులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయని ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ సుఖ ప్రసవం కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈవో సోనాజీ, హెచ్ వి లక్ష్మి, హెచ్ ఏ సత్యనారాయణ, తోపాటు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# వికలాంగులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం చింతం సిద్దు మాదిగ

**నల్లబెల్లి, సెప్టెంబర్ 20 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఈ రోజు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ ఎఫ్, విహెచ్పిఎస్ నాయకులు ముట్టడి చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఎస్ ఎఫ్ ,వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ మాట్లాడుతూ: ప్రతి ఎన్నికల సమయంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఇతర పేద ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను మరిచిపోయింది. హక్కుగా రావలసిన పెన్షన్లు, రిజర్వేషన్లు, రవాణా సౌకర్యాలు ఇవన్నీ ఇంకా అమలు కాలేదు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ. 6000/-, ఇతర ఆసరా పింఛన్లు రూ. 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ. 15000/- వెంటనే మంజూరు చేయాలి. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలతో సహా అన్ని పింఛన్లు చెల్లించాలి. కొత్త దరఖాస్తుదారులందరికీ వారు దరఖాస్తు చేసిన తేదీ నుంచే పెన్షన్లు మంజూరు చేయాలి. ఉద్యోగాలు రిజర్వేషన్లపై డిమాండ్లు అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో 4% వికలాంగుల రిజర్వేషన్ అమలు చేసి ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి. వికలాంగుల రోస్టర్ సవరించి, ఎస్ ఆర్ డి జీవో వెంటనే జారీ చేయాలి. క్యారీ ఫార్వర్డ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ఆర్టీసీ లో 4% బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు అన్ని ఉద్యోగాల్లో డ్రెస్ కోడ్ రిజర్వేషన్ కల్పించాలి.

**రవాణా, విద్య, వ్యాపారంలో సౌకర్యాలు:**

వికలాంగులకు అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

ఆర్టీసీ వ్యాపార సముదాయాల్లో 5% రిజర్వేషన్ ఇవ్వాలి.

వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్స్, కాలేజీల్లో ఉచిత ప్రవేశాలు కల్పించి, విద్యలో వెనుకబడకుండా చూడాలి.

వికలాంగులు, వృద్ధులు, వితంతువుల సమస్యలను పట్టించుకోని రేవంత్ రెడ్డి సర్కార్ తగిన మూల్యం చెల్లించక తప్పదు. ప్రజల ఆశలతో ఆటలాడే ప్రభుత్వాన్ని ఎప్పటికీ సహించం అని చింతం సిద్దు మాదిగ హెచ్చరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

పరికి రత్నం మాదిగ ( ఎం.ఆర్.పి.ఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు),

బట్టు సాంబయ్య (మాల మహానాడు జిల్లా నాయకుడు),

ఈదునూరి విజయ్ కుమార్ ( వి హెచ్ పిస్ నాయకుడు),

పరికి పవన్ ( ఎం ఆర్ పి స్ నల్లబెల్లి టౌన్ అధ్యక్షుడు),

పోలేపాక అరుణ్, బొట్ల వి దయాకర్, ఎనుగందుల విజయ్, శ్రీశాంత్, జ్యోతి లునావతి, జ్యోతి తారమ్మ, కవిత, సరూప అరుణ తదితరులు పాల్గొన్నారు.



# భావి తరాలకు అందించే గొప్ప సంస్కృతి మన బతుకమ్మ

**సాంకేతికత రావడం తో పుస్తకాల్లో పాడే సంస్కృతి దూరం అవుతుంది.. పంచభూతాలను ఆరాదించే.. ఆడపడుచులు పూజించే పండుగ బతుకమ్మ తెలంగాణ జీవన విధానాలు.. కుటుంబ విలువలు పండుగలో ప్రతిబింబిస్తాయ్ ఉపాధ్యాయురాలు విజయ రూపొందించిన బతుకమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం) :** ఇసుకల పుట్టెను గౌరమ్మ... ఇసుకల పెరగెను గౌరమ్మ.. ఇసుకుల వసంతం గౌరమ్మ..!! అనే ప్రకృతి ని ప్రేమించే గౌరవించే గొప్ప సంస్కృతి.. సాంప్రదాయాల పండుగ బతుకమ్మ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఉపాధ్యాయురాలు లక్కీరెడ్డి విజయ రూపొందించిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించారు.. సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి... సాంప్రదాయాలను ఒడిసి పట్టె.. ఉట్టి పడే పండుగ బతుకమ్మ అని.. బోడెమ్మ పండుగ తో మొదలై సద్దుల బతుకమ్మ తో పక్షం రోజుల పాటు ఆడపడుచులు చేసుకొని పూల సంబురం బతుకమ్మ అని అన్నారు. స్త్రీ శక్తికి ప్రతీక అయిన ఈ పండుగ భావి తరాలకు అందించే గొప్ప సంస్కృతి సాంప్రదాయం ఈ పండుగనేనని చెప్పారు.. సాంకేతికత రావడం తో పుస్తకాల్లో పాడే సంస్కృతి దూరం అవుతుందని...ప్రకృతి ని ప్రేమించే..పూలను పూజించే స్త్రీ శక్తికి ప్రతీక ఈ బతుకమ్మ పర్వదినం అని.. పంచభూతాలను ఆరాదించే.. ఆడపడుచులు పూజించే పండుగ అని, తెలంగాణ జీవన విదానాలు.. కుటుంబ విలువలు ఈ పండుగలో ప్రతిబింబిస్తాయని చెప్పారు. సాంకేతికతకు అలవాటు అయిన ఈ కాలం లో వెనకటి కాలం జ్ఞాపకాలను నేటి తరం. ముందు తరాలకి ఉపయోగ పడే బతుకమ్మ పాటలు, చరిత్ర ఈ బతుకమ్మ పుస్తకం లో ఉట్టి పడేల పాటలు రూపొందిచారని చెప్పారు.. ఈ పాటలు సంస్కృతి, సాహిత్య ప్రతీకలుగా నిలుస్తాయని.. బతుకమ్మ లో పెరిచే పూలు తంగేడు పూలు, చామంతి బంతి గడ్డి పూలు మందారం ఇలా పూల విశిష్టత.. బతుకమ్మ కు పెట్టె నైవేద్యాలు సత్తు పిండి, మలీద ముద్ద, పులిహోర, నువ్వుల పిండి ఇలా నైవేద్యాల ప్రత్యేకత ఎంటో పాటల రూపం లో తిసుక రావడం అభినందనియమని, ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు విజయను అభినందించారు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.. పుస్తక ఆవిష్కరణ ఆడపడుచుల ఎల్లవేళలా అండగా ఉండేటువంటి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హరీష్ రావు యొక్క చేతుల మీదుగా ఆవిష్కరించబడటం అందరికీ ఆనందంగా ఉందని విజయ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కౌన్సిలర్ కొండం కవిత తడిసిన రమాదేవి, పురమాండ సుజాత, మంకాల నాగరాణి, జిడిగం ప్రసన్న, చిలివేణి ఉమా, కళాకారుని భవాని నాయకురాళ్ళు అనిత, స్వప్న, సుజాత రమా పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న రాజన్న ఆలయం

**రేపటి నుండి దేవి నవరాత్రోత్సవాలు**



వేములవాడ, సెప్టెంబర్ 20 (నినాదం) : దక్షిణగా కాశీగా పేరుగాంచిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ధర్మగుండం శుద్ధి చేయడం, ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించడం, స్వామివారి బంగారు-వెండి సేవ వాహనాలను శుభ్రపరచడం వంటి ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజన్ఆన లయ ఈవో ఎల్. రమాదేవి సిబ్బందికి పలు సూచనలు చేశారు. శ్రీ దేవి నవరాత్రోత్సవాలు ఈ నెల 22 సోమవారం నుండి అక్టోబర్ 2 వ తేదీ గురువారం వరకు జరుగనున్నాయి. ఆలయ ఆర్జిత సేవలైన నిత్య కళ్యాణములు, మహా లింగార్చన, శ్రీ సత్యనారాయణ వ్రతములు, ఆకులపూజలు, పల్లకి సేవలు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అభిషేకములు, అన్నపూజలు మాత్రం సమయానుకూలంగా జరుగుతాయని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 1 న తెప్పోత్సవం, 2 వ తేదీ విజయదశమి సందర్భంగా అంబారీ సేవ, షమీ పూజ ఉన్నందున పెద్ద సేవ టిక్కెట్లు నిలిపివేయబడుతాయని, భక్తులు గమనించాలన్నారు.

# రైతన్నకు నష్టపరిహారం మార్కెట్ రేట్ కంటే పది రేట్లు ఎక్కువ ఇవ్వాలి



**మహేశ్వరం సెప్టెంబర్ 20 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రం ,రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండల కేంద్రంలో జంగారెడ్డి పల్లి గ్రామంలో త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ లో బలహీన వర్గాల రైతులు మరియు సన్న ,చిన్న కారు రైతులు పొలాలు కోల్పోతున్నారు అని తెలుసుకొని, ఎవరైతే రైతులు ఆందోళనకు గురవుతున్నారో ,బాధపడుతున్నారు ఆ రైతుల పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలించి వాళ్లకి మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల వెంకటేష్ గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఉన్న పాత రోడ్డు అలైన్మెంట్ ప్రకారమే త్రిబుల్ ఆర్ రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొలం కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం కింద మార్కెట్ రేట్ కంటే పది రెట్లు ఎక్కువ కట్టించాలని డిమాండ్ చేశారు, రెవెన్యూ చట్టప్రకారం ప్రజాప్రయోజనం కోసం ఎవరైతే రైతుల పొలాలు కోల్పోతున్నారు వారికి పొలానికి పొలం లెక్కన రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం, కొంగరకలాన్, లో ఉన్న ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు రైతుల పొట్ట గొట్టి ఈ రోడ్డు ఎవరి ప్రయోజనం కోసం వేస్తున్నారు ఏం బాగు చేయడానికి కోసం వేస్తున్నారు. ఈ రోడ్డు వలన ఏం అభివృద్ధి చెందుతుందని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను ప్రభుత్వం ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే నేను రైతులకు అండగా ఉండి రైతుల కోసము న్యాయపరంగా సుప్రీమ్ కోర్టుకు పోయి పోరాటం చేసి రైతులకు న్యాయం చేకూరుస్తానని ఈ సందర్భంగా పొలాలు కోల్పోతున్న రైతులందరికీ నేను హామీ ఇస్తున్నాను అని ఉప్పల వెంకటేష్ గారు మాట్లాడడం జరిగింది నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి రంగారెడ్డి జిల్లాలో ఎందరో రాజకీయ నాయకులు కబ్జాలు చేసుకున్నారు వారి నుంచి రికవరీ చేసి ఈ పొలం కోల్పోతున్న రైతులకు పొలం పంచి న్యాయం చేయాలని ఈ ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి పల్లి గ్రామం రైతులు, ప్రజలురైతులతో పాటు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ తలకొండపల్లి సర్పంచ్ లలిత జోతయ్య తుమ్మలకుంట సర్పంచ్ లక్ష్మనాయక్ , తలకొండపల్లి మండల వివిధ గ్రామాల నాయకులు, జూలపల్లి, రాంపూర్, గ్రామాల పొలాలు కోల్పోతున్న రైతులు కార్యక్రమంలో పాల్గొని వారి బాధలను ఉప్పల వెంకటేష్ గారితో పంచుకోవడం జరిగింది రైతులందరికీ నేను అండగా ఉంటాను అని ఉప్పల వెంకటేష్ హామీ ఇవ్వడం జరిగింది.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు



కల్వకుర్తి, సెప్టెంబర్ 19 (నినాదం) : కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ %d% విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇప్పటికే గ్రామంలో దాదాపు కోటిన్నర పైచిలుకు రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసామన్నారు. అలాగే సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, తిరుపతి గౌడ్,దేవాలయ చైర్మన్ రవి గౌడ్,నాయకులు తాడెం మల్లయ్య, ఎముక మహేష్,పట్టపర్ల పాండు గౌడ్, కుమ్మరి శ్రీరాములు, యార సురేష్, కుమ్మరి సాయి, కొమ్మగోని జంగయ్య, పర్వత్ రెడ్డి, యార పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా : శాసనసభ్యులు కాలే యాదయ్య

**150 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**చేవెళ్ళ సెప్టెంబర్ 20 (నినాదం):** పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి అని శాసనస భ్యులు కాలె యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల నియోజక వర్గంలోని షాబాద్ మొయినాబాద్ శంకర్పల్లి నవపేట్, చేవెళ్ల మండలాల 150 కుటుంబాల లబ్ధిదారులకు 65 లక్షల 67 వేల చెక్కులను శాసనసభ్యులు కాలె యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ శాసనసభ్యులు కాలె యాదయ్య మాట్లాడు తూ,ప్రజలకు పండుగ ఆనందం మరింత రెట్టింపు కావాలన్న దృష్ట్యా ఈ సహాయాన్ని అందజేస్తున్నాం. సీఎం రీలీఫ్ ఫండ్ ద్వారా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి అర్హుడికి సహాయం అందేలా కృషి చేస్తున్నాం. నా నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చడం, వారికి అండగా నిలవడం నా ధర్మం. ప్రజల ఆశీస్సులు,ఆశీర్వాదాలు ఉంటే మరిన్ని వందల కుటుంబాలకు త్వరలోనే సాయం అందేలా చర్యలు తీసుకుంటా" అని అన్నారు. పేదల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని, ఎవరి ఇల్లు గడపకైనా వెళ్లి సమస్యలు విని సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నానని,ప్రతి ఒక్క అర్హుడికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా న్యాయం జరుగేలా ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు.

**లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ..**

"పండుగ సందర్భంగా ఈ సాయం లభించడం మా కుటుంబాలకు నిజమైన వరం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఈ సహాయం పెద్ద అండగా నిలుస్తుంది. ప్రజల సమస్యలతో పాటు వారి భావోద్వేగాలను అర్థం చేసుకుని సహాయం అందించే ఎమ్మెల్యే కాలె యాదయ్య గారికి ధన్యవాదాలు" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# కర్ర శ్రీహరి ఆత్మ శైవైక్యం చెందాలి

**ఘన నివాళులు అర్పించిన పొనగంటి మల్లయ్య**



**జమ్మికుంట, సెప్టెంబర్ 20 (నినాదం) :** తెలుగుదేశం పార్టీ తో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన కోహెడ మాజీ జెడ్పిటిసి కర్ర శ్రీహరి ఆకస్మిక మరణం బాధాకరమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య అన్నారు. శనివారం కర్ర శ్రీహరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, పార్టీలకతీతంగా ప్రజా సేవ చేస్తూ ప్రజల మనిషిగా పేరుపొందిన కర్ర శ్రీహరి మరణం బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య తో పాటు మున్నూరు కాపు సంఘం నాయకులు పొనగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో మెరిసిన కల్వకుర్తి ఆణిముత్యం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 19 (నినాదం) :** కల్వకుర్తి పట్టణానికి చెందిన పోల లక్ష్మి మేఘన ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో 123 క్యాటగిరి తో 1207 ర్యాంకు సాధించి, పరీక్షలో సత్తా చాటింది. నిన్న నిర్వహించిన మెడికల్ కౌన్సిలింగ్లో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి ఉత్తమ ప్రతిభ చాటుకుంది. కల్వకుర్తి పట్టణా నికి చెందిన పోలా శ్రీధర్ లావణ్య దంపతుల కుమార్తె లక్ష్మీ మేఘన. తమ కుమార్తె ఎంబిబిఎస్ సీటు సాధించడంతో తల్లిదం డ్రులు హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మీ మేఘనను కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువు లతో పాటు పలువురు అభినందించారు.

# యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ కిట్లు పంపిణీ




కల్వకుర్తి, సెప్టెంబర్ 19 (నినాదం) : కల్వకుర్తి మండలం జీడిపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు శనివారం యూత్ ఫర్ సేవా కల్వకుర్తి ఆధ్వర్యంలో స్టడీ కిట్లు (స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్ ,జామెట్రీ బాక్స్, స్కెచ్ క్రేయాన్ ప్యాకెట్స్ తో కూడిన పౌచ్, జాతీయ నాయకుల చిత్రాలతో కూడిన స్టిక్కర్స్, పెన్నులు పెన్సిల్ స్కేల్) పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ ఫర్ సేవా సభ్యులు అనిల్, భగత్, రాజు లు హాజరై కల్వకుర్తి మండల ఎంఈఓ శంకర్, మార్చాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ లతో కలిసి విద్యార్థులకు అందించారు. ఈసందర్భంగా యూత్ ఫర్ సేవ సభ్యులు అనిల్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఉద్దేశంతో యూత్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ ఎన్నో విద్యా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అలాగే మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు ఎంచుకొని అక్కడి విద్యార్థులను ప్రోత్సహించడానికి, చదువులో రాణించడానికి స్టడీ కిట్స్ ను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆనంతరం నిర్వహించిన పాఠశాల పి టి ఎం సమావేశంలో ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు తండాకు రావడం అదృష్టమని వారి సేవలు తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం యూత్ ఫర్ సేవా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ ప్రైవేటుకు ధీ టుగా నడపబడుతున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మేమున్నామంటూ ముందుకు వచ్చిన యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వారికి మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. యూత్ ఫర్ సేవా సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు రఘురాం, పంచాయతీ కార్యదర్శి శశిధర్, గ్రామ ప్రజాపతినిధులు భీమ్లా, శ్రీను, అంగన్వాడి టీచర్ స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివాలయంలో బోర్ వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, సెప్టెంబర్ 20(నినాదం) :** కరీంనగర్ నగరపాలక సంస్థ రేకుర్తి 20 వ డివిజన్ లోని గల శ్రీ అపర్ణ అమృతేశ్వర మహా శివాలయంలో శనివారం రోజున కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బోర్ వేయించారు . ఇటీవల దేవాలయ అవసరాల కోసం బోరు వేయించాలని ఆలయ కమిటీ బాధ్యులు బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆలయ అవసరాల కోసం, భక్తుల సౌకర్యార్థం బండి సంజయ్ బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, గౌరవ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీటియు ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడికి సన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నినాదం):** చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నిశిత రాజు ను బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిశిత ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం శాలువ తో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ నిశిత రాజు చాలా సంవత్సరాలు గా నిజామాబాద్ జిల్లా వాసులకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా అత్యున్నత పదవి లో నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ నగర్ గృహ వాసుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, నాయకులు గణేష్, మహెూంధర్, రాజు, లక్ష్మణ్, చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థిని



**కల్వకుర్తి, సెప్టెంబర్ 20 (నినాదం) :** కల్వకుర్తి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ విద్యార్థిని ప్రియా ఏంజెల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన ప్రియా ఏంజెల్ ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు మిడ్జిల్ మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో, ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కల్వకుర్తి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించింది. జాతీయ స్థాయి నిర్వహించిన నీట్ పరీక్షలో ప్రతిభ కనబర్చి 235043 ర్యాంకు సాధించి వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ప్రియా ఏంజెల్ తండ్రి శామ్యూల్ సుందర్ చారి (జర్నలిస్ట్), తల్లి పార్వతి ప్రసన్న గృహిణి. ప్రియా ఏంజెల్ సాధించిన విజయంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహవిద్యార్థులు, ప్రజా ప్రతినిదులు నాయకులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రియ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఎంబిబిఎస్ లో సీటు సాధించిన ప్రియా ఏంజెల్ తాను చిన్ననాటి నుంచే వైద్యురాలిగా మారాలి అన్న సంకల్పం, తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం,మార్గనిర్దేశం కల్వకుర్తి మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో బలమైన విద్యా పునాది, క్రమశిక్షణ,కష్టపడి చదవడం, సమయపాలన,

గురువుల మార్గదర్శకత్వం, ఆత్మవిశ్వాసం తన విజయానికి బాటలు వేశాయన్నారు. నిరుపేదలకు సేవ అందించడమే తన లక్ష్యమని తెలిపింది.

# శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



హుస్నాబాద్ అక్టోబర్ 20 (నినాదం) : శ్రీ సరస్వతీ శిశు మందిర్ హుస్నాబాద్ పాఠశాల లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో గెస్ట్ గా వైస్ చైర్ పర్సన్ అయిలేని అనితగారు రావడం జరిగినది అనిత మాట్లాడుతూ పిల్లలు బతుకమ్మను చక్కగా పేర్చారు సంప్రదాయదుస్తులు చక్కని చీర కట్టు లో విద్యార్థులు ఎంతో అందం గా తయారు అయ్యారు. చెప్పట్లతో బతుకమ్మ చాలా అందంగా అదరని కొనియాడారు. శిశు మందిర్ ప్రభంధకరికి సభ్యురాలు మడిశెట్టి హేమలత చక్కని బతుకమ్మ పేర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రధానాచార్యురాలు శ్రీలత మాట్లాడుతూ మహిళ అనుకుంటే సాధిచలేనిది ఏదీ లేదు అని శిశు మందిర్ లో జరిగే మాతృభారతి ద్వారా మహిళలు హుస్నాబాద్ లో ఏకమావ్వాలని కోరారు.ఇందులో ప్రబంధకరిని సభ్యులు అధ్యక్షులు గౌరీశెట్టిప్రకాష్ గారు వారి సతీమణి కార్యదర్శి బబ్బుల రవీందర్ వారి సతీమణి , సహా కార్యదర్శి పోల్సాని బాపూరావు , మాతాజీలు పాల్గొనడం జరిగింది విద్యార్థులు బతుకమ్మ పాటలు ఆటలతో తమ ఆనందహెూత్సహన్ని తెలియజేసారు.ముందస్తు బతుకమ్మ సంబరాలకి వచ్చిన ప్రతి ఒక్క మాతాజీకి పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ ప్రధానచర్య ప్రబంధకారిణి బృందం.

# జాతీయ రహదారుల భూసేకరణ వెంటనే పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు**

**జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించిన సీఎస్**

ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్20(నినాదం) జాతీయ రహదారుల నిర్మాణాలు అయ్యేలా పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సిఎస్, జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ - డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ -మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎస్ సమీక్షించి పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా సి.ఎస్. కే.రామకృష్ణా రావు మాట్లాడుతూ




రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణ పనులు భూ సేకరణ ఆలస్యం కావడం వల్ల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.నాగపూర్ విజయవాడ ప్రాంతాలను కలుపుతూ వేసే ఎన్.హెచ్.163జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే మన రాష్ట్రంలో 278 కి.మీ. వేయాల్సి ఉంటుందని, దీనికి అవసరమైన 1382 హెక్టార్ల భూ సేకరణకు ఇప్పటి వరకు 1184 హెక్టార్ల భూ బదలాయింపు పూర్తి చేశామని అన్నారు. కోర్టు కేసులలో సకాలంలో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి స్టే తొలగిపోయేలా చూడాలని అన్నారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ ఉన్న ఆర్బిట్రేషన్ అవార్డు కేసులు పరిశీలించి త్వరగా డిస్పోజ్ చేయాలని అన్నారు. భూ సేకరణ అంశంలో రైతులను ఒప్పించేందుకు స్థానికమంత్రి, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు.

జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేసేందుకు నిధులుఅందుబాటులో ఉన్నాయని, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలాచూడాలని సీఎస్ ఆదేశించారు. భూసేకరణ అంశంలో ఉండే చిన్న, చిన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్ 163జి పరిధిలో ఖమ్మం జిల్లాలో కోర్టు స్టే ముగిసినందున 12 కిలో మీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, అక్టోబర్ చివరి నాటికి ఎన్.హెచ్.ఏ.కు భూబదలాయింపు చేస్తామని అన్నారు. కొదుమూరులో పెండింగ్ ఉన్న 7.39 హెక్టార్ల భూ బదలాయింపు రాబోయే 10 రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఈఈ యుగేందర్, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత, సంక్షేమమే లక్ష్యం

**కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి**

**మున్సిపల్ వర్కర్స్ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి**

**ఖమ్మం, సెప్టెంబర్ 20(నినాదం):** మున్సిపల్, కార్పోరేషన్లో పనిచేస్తున్న స్టాఫ్, అవుటసోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగ భద్రత, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. సంక్షేమం, హక్కుల కోసం సంఘటిత పోరాటాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ -మూడవ మహాసభలు శనివారం స్థానిక అంబేడ్కర్ భవన్ లో జరిగాయి. అంతకు ముందు జెడ్పి సెంటర్ నుండి -అంబేడ్కర్ భవన్ వరకు మున్సిపల్ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్ ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఊడల కృష్ణ, తాటి నాగేంద్రబాబు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సమావేశంలో జైపాల్రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలు కార్పోరేషన్లలో శ్రమ దోపిడి జరుగుతుందన్నారు. నగరాలు, పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దడంలో కీలక భూమిక చపోషిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆయన తెలిపారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి నెలకు రూ. 26 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టంలో మున్సిపల్ కార్మికులను చేర్చకపోవడం శోచనీయమని 20 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని సైతం ఇంకా నైపుణ్యత లేని వారిగా గుర్తించడం ఏమిటని జైపాల్రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు 20 రేట్లు వేతనాలు పెరిగినా మున్సిపల్ కార్మికులకు మాత్రం అందులో 50వ వంతు కూడా పెరగలేదని ఆయన తెలిపారు. మున్సిపల్ కార్మికుల పట్ల పాలక వర్గాలు వివక్షను ప్రదర్శిస్తున్నాయని ఆయన తెలిపారు. చాలా సందర్భాల్లో పని ఒత్తిడికి గురి చేస్తూ కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇది సరైంది కాదన్నారు. వైరాలో స్పెషల్ డ్రైవ్ క్రింద 55 మందిని తీసుకున్నారని వారికి మున్సిపల్ చట్టాలను వర్తింపజేయాలని ఆయన కోరారు. దసరా తర్వాత మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, కనీస వేతన అమలు తదితర సమస్యల సాధనకు పోరాట కార్యాచరణ ప్రకటించనున్నట్లు జైపాల్రెడ్డి తెలిపారు. అనేక దశాబ్దాల పాటు ఏఐటియుసి నేతృత్వంలో పోరాడి సాధించుకున్న హక్కులకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆయన ఆరోపించారు. ఎనిమిది గంటల




పని స్థానే పది గంటల పని విధానం తీసుకు రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ అనంతరం 43 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్ తదితరులు ప్రసంగించగా ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఏఐటియుసి నాయకులు వేము రాంబాబు, గారపాటి అశోక్, సిహెచ్ వెంకటేశ్వరరావు, కృష్ణ, బుర్రి ఉపేందర్, నాగేంద్రబాబు, వజీరిమియా, కృష్ణమూర్తి, రాయపూడి శ్రీను, చింతల శ్రీను, రవీంద్రరెడ్డి, ఏబు, దయాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయం స్కూల్లో ముందస్తు బతుకమ్మ

**చిన్నారుల బతుకమ్మ సంబరాలు**



**గుండాల సెప్టెంబరు 20 ( నినాదం ) :** గుండాల మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం స్కూల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి ప్రగతి స్కూల్ కరెస్పాండెంట్ తాటిపల్లి సత్యం ఆధ్వర్యంలో స్కూల్లో చదువుతున్న స్టూడెంట్ తో పాటు టీచర్స్ ఉదయం స్కూలుకు వచ్చేటప్పుడు తీరక్క పూలు తెచ్చి బతుకమ్మ ఆడుతూ లాస్ట్ రోజు ఉత్సాహంగా గడిపారు ప్రతిసారి కంటే ఈసారి బతకమ్మ సంబరాలు మరింత సంతోషంగా జరిగాయని మహిళా టీచర్స్ ఆనందం వ్యక్తం చేశారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు మా తల్లి ఉయ్యాలో అంటూ చక్కటి పాటలతో సంబురంగా గడిపారు చిన్న పెద్ద అనే తేడా లేకుండా బతుకమ్మ ఆడుతూ డ్యాన్స్ చేస్తూ శనివారం నుంచి దసరా సెలవులు ఉండడంతో సుమారు 15 రోజుల తర్వాత కలుసుకుంటామని దానితో మరింత ఉత్సాహంగా గడిపారు ఈ కార్యక్రమంలో చిన్నారులు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం, సెప్టెంబరు 20 ( నినాదం ) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మంగంపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు గ్రామ యువకులు సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఆహ్వానించారు.ప్రతి ఏటా యువత భక్తి భావంతో నిర్వహించే ఈ ఉత్సవాలు గ్రామ ప్రజల సహకారంతో సాంప్రదాయ వైభవంగా జరుగుతుండటం ప్రత్యేకతగా మారింది.ల ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ, “గోవర్ధన్ రెడ్డి” ఎల్లప్పుడూ మాకు అండగా నిలుస్తున్నారనీ, యువత ప్రోత్సాహంలో ఆయన అందిస్తున్న మద్దతు మరువలేనిది అని పేర్కొన్నారు.

## నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ




**సిద్ధిపేట(నంగునూర్)నినాదం:** నేర్చుకోవడం అనేది జీవితాంతం జరిగే ప్రక్రియ అని, విద్యార్థులు దానిని నిరంతరం కొనసాగించాలని అమెరికాలోని ఎన్వీడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 2024-25 సంవత్సరంలో డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని ఎన్వీడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా పాల్గొని విద్యార్థులకు డిప్లొమా పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి జీవితంలో ఎంత పెద్ద సమస్య వచ్చినా, కష్టమైనా దాన్ని ఎదుర్కొని పరిష్కార మార్గాలు కనుక్కోవాలని తెలిపారు. ప్రతికూల ఆలోచనలు విడిచిపెట్టి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు కెరీర్ కు సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ లో మొదటి స్థానాన్ని సాధించిన ఎలక్ట్రానిక్స్ విద్యార్థులను, రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అభినవ్, షహబాజ్, రాజు, రామకృష్ణ, పాతూరి శ్రీనివాస రెడ్డి, కమాల్ అహ్మద్, రాజమౌళి, కవిత, వైదేహి, విజయ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, దీపిక, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టింటికి వెళ్లిన భార్య మనస్థాపం చెందిన భర్త

**క్రిమి సంహారక మందు తాగి భర్త ఆత్మహత్య**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 20 (నినాదం):** భార్యఅలిగి పుట్టింటికి వెళ్లి రాకపోవడంతో మనస్థాపం చెందిన భర్త క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాచారం ఫైర్ఫైటింగ్ కాలనీలో యాదండ్ల సురేష్ అలియాస్ సతీష్ గౌడ్ భార్య దివ్య ఇద్దరు కుమారులతో కలిసి నివాసముంటున్నారు. సతీష్ గౌడ్ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అన్యోన్యంగా సాగిన వారి కుటుంబంలో గత 8 నెలలుగా భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకోవడంతో పిల్లలతో సహా దివ్య అలిగి పుట్టింటికి వెళ్ళింది. పలుమార్లు పెద్దల సమక్షంలో రాజీ కుదిర్చిన ఆమెలో మార్పు రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సతీష్ గౌడ్( 33) శుక్రవారం గుర్తుతెలియని క్రిమిసంహారకమందు తాగానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. వెంటనే కుటుంబ సభ్యులు గాంధీ ధావకానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహా చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే.పి. వివేకానంద

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బలరాం రెడ్డి నివాసంలో నిర్వహించిన చండీయాగం వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులతో ఆశీర్వాదం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ“అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, శౌరి, కృష్ణ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ ఉనికి కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న విపక్షాలు



**మహేశ్వరం సెప్టెంబర్ 20 (నినాదం) :** టీపీసీసీ సభ్యుడు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో ప్రగతిని జీర్ణించుకోలేక విపక్షాలు కుట్ర రాజకీయాలు సాగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్ అన్నారు. ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్, బిజెపి నాయకులు విష ప్రచారాలు సాగిస్తున్నాయని వారు మండిపడ్డారు. కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బిక్యా నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు బతుకమ్మ పండుగ , విశిష్టతను కూడా దెబ్బతినేలా బిఆర్ఎస్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు.పండుగ వేళ గ్రామాల్లో ఐక్యత ను దెబ్బతీ సేలా వ్యవహరిస్తున్నరన్నారు రాష్ట్రంలో ప్రతిదీ రాజకీయం చేస్తూ స్వార్ధ శక్తులు ప్రగతి నిరోధకంగా మారాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారం, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తుందని చెప్పారు కల్వకుర్తి లో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తుంటే. కొందరు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి పై అసత్య ప్రచారాలు సాగిస్తున్నారని మండిపడ్డారు. రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో కొందరు నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని వారు సూచించారు. ట్రిపులర్ విషయంలో ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని అన్నారు. రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. వాస్తవాలు గ్రహించకుండా తమ రాజకీయ ఉనికి కోసం కొందరు నాయకులు ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నారాయణరెడ్డిని విమర్శించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ జగన్ గౌడ్ జాంగిర్ అలీ, శేఖర్, రాంచందర్ నాయక్, హీరా సింగ్ నాయక్, మంకీ శీను, తులసి రామ్ నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ను కలిసిన సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం) :** బీసీల,కుల వృత్తిదారుల సమస్యల పరిష్కారంపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు.ఈ మేరకు పత్రికా ప్రకటన ద్వారా మురళీకృష్ణ ఆచార్యులు వివరాలు తెలియజేస్తూ శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ ను గౌరవపూర్వకంగా కలిసి బీసీ కులాల ఆత్మగౌరవంతో పాటు బీసీలు,బీసీ వృత్తిదారుల అభివృద్ధి కోసం కమిషన్ చైర్మన్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లానని తెలిపారు.ఆయా అంశాలపై సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఆయా వృత్తిదారుల సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించ వలసింది రెవెన్యూ అధికారులే

**అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూముల చుట్టూ ప్రహరీ నిర్మించండి**


**ప్రభుత్వ భూముల వివరాలు తనకు పంపించాలని ఆర్డీవో తాసిల్దార్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (నినాదం) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం గ్రామంలోని 307 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాలను తొలగించి స్వాధీన పరుచుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆర్డిఓ, తహాసీల్దార్లను ఆదేశించారు. శనివారం కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం లో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నందున జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, సిబ్బంది పై ఉన్నదని తెలిపారు. సర్వేనెంబర్ 307 తో పాటు, గాజులరామారం డివిజన్లోని పూర్తిస్థాయిలో ప్రభుత్వ భూములు ఏఏ సర్వే నెంబర్లలో ఎంత ప్రభుత్వ భూమి ఉన్నది, అందులో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయని మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్ ను కలెక్టర్ అడిగి



తెలుసుకున్నారు. ఆర్డిఓ మ్యాప్ ద్వారా ప్రభుత్వ భూమి, ఆక్రమణకు గురైన స్థలాల వివరాలను కలెక్టరుకు వివరంగా తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను తొలగించాలని, ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రహరీని నిర్మించాలని, అందుకు గాను పూర్తి వివరాలను తనకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ ఎంఆర్ఓ సుజాత, డిప్యూటి ఎంఆర్ఓ మల్లికార్జున్, డిప్యూటి ఐఓఎస్ శ్రీనివాసచారి, ఆర్ ఐ కలీం, తదితరులు పాల్గొన్నారు.

## చింతలచెరువు దగ్గర బతుకమ్మ దసరా ఏర్పాట్లు చేయాలి



**సిద్దిపేట (నినాదం):** సిద్దిపేట పట్టణంలోని చింతల్ చెరువు దగ్గర బతుకమ్మ దసరా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ను కోరారు డిసిసి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ ఓబీసీ సెల్ డిస్టిక్ సెక్రెటరీ సీత బాలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతల చెరువు వద్ద బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను పురస్క రించుటకు ఇప్పటివరకు చెరువు వద్ద ఇలాంటి ఏర్పాట్లు చేయలేదు అన్నారు కనీసం లైట్లు కూడా ఏర్పాట్లు చేయలేదు.అన్నారు ప్రజల్లోకి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. మెరుగు రాజు .ఎండి ఎండి మాజీద్ ఖాన్. యాసీన్. ఆర్ చంద్రం గణేష్ సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## జిన్నారం, ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందడి

**జిన్నారం సెప్టెంబర్ 20:** మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో శనివారం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని పూల పండుగను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ పుష్పాలతో బతుకమ్మలను అలంకరించి. సంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో ఆనందభరితంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, చరిత్ర, వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

